మినీ కథ

# చల్తే - చల్తే

ఆనంద్ భవన్‌లో కాఫీతాగి బయటకివచ్చాను. "హలో సురేష్...." మారుతిరావు పిలుపుకు పక్కపొడి కొనుక్కొని, తింటూ, "ఈపాటికి విజయ వచ్చే వుంటుంది ఆఫీసునుండి" అని అనుకుంటూ కదలబోతున్న నేను ఆగిపోయాను.

"బొత్తిగా నల్లపూసవై పోయావ్...." అంటూ నవ్వి "మా చెల్లాయి కదలనీయదేమిట్రా?" అన్నాడు.

నేను చిన్నగా నవ్వాను. పెళ్ళయిన కొత్తలో ప్రతివాడు ఎదుటివాడి ఈ ప్రశ్నకు చిరునవ్వు సమాధానంగా చెబుతాడేమో! కారణం.... నిజంగా ఆ వచ్చిన కొత్తావిడ, ఇంట్లోంచి నిజంగా కదలనీయకకాదు. మగవాడు చేసే ప్రతీదానికి పరోక్షంగా బాధ్యత వహిస్తున్నందుకు సంతోషంగా, ఎదుటవాడు ఆ కారణం తప్ప మరోటి ఊహించలేని తత్వానికి, వాళ్ళ ఆలోచనా పరిధి అంతకుమించి లేనందుకు జాలిగా....

నా నవ్వు గురించి వాడు అడిగేలోగానే దూరంగా స్కూటర్ వెనుక కూర్చుని, వెదు

---

కుండా వచ్చేసరికి కాస్త ఆదుర్దాపడ్డాను." సుదర్శనం గదిలోనుండి వెళ్ళిపోయేడు.

ఎంత నటన? కసిగా పళ్ళ కొరుక్కుంది పూర్ణ. ఈ నిజం తనతో చెప్పేస్తే అతని సొమ్మేంపోయింది? ఈరోజు పార్టీకి వెళ్ళబట్టి అగ్నిజ్వాలలాంటి ఆ నిజం తెలిసి తనని నిలువునా దహించివేస్తోంది. ఇంక తనే పాపాయి కోసమూ కలలు కనక్కరలేదు. ఏ మధురమైన రాత్రులకోసమూ ఎదురుచూడనక్కర్లేదు. తనను వరించింది 'అదృష్టం' కాదు. అదృష్టపు మేలిముసుగుతో వచ్చిన దురదృష్ట దేవత. తను అమాయకంగా తలుపులు తెరిచి ఆమె నాహ్వానించింది. అంతా కలిపి పద్దెనిమిదేళ్ళ వయసు తనకి. ఎలా గడపటం మిగిలిన జీవితమంతా మోడులాగా? గడ్డిపువ్వు సైతం తుమ్మెద ప్రేమకు నోచుకుంటుందే? తన బ్రతుకు అంతకన్నా హీనమైపోయిందేం? తనకి, షోకేస్‌లోని బొమ్మకి తేడా ఏముంది?

రోజులు గడుస్తున్నకొద్దీ సంపూర్ణలో అన్నింటిమీదా ఆసక్తి చచ్చిపోతోంది. తల దువ్వుకోవాలన్పించదు. చీర మార్చుకోవాలన్పించదు. ఓ విధమైన నిర్లిప్తత. ఏ మార్పూ లేని జీవితంమీద నానాటికీ విసుగు పుడుతోంది. కనీస మానవుడికి వుండే ఎంతో మామూలు కష్టసుఖాలకుకూడ నోచుకోనిది తనదేం బ్రతుకు? వెన్నెల రాత్రులు, మల్లెల ఘుమఘుమలు, పురిటి నొప్పులు, పాపాయి బోసి నవ్వులు—ఇవన్నీ తన కందనంత ఎత్తులో వున్నయ్. మరబొమ్మలా మారిపోతోంది సంపూర్ణ.

సంపూర్ణలో మార్పు సుదర్శనానికి అర్థమౌతూనే వుంది. కాని తనేం చెయ్యగలడు? సంపూర్ణలోని స్తబ్ధతకి కూడ కారణం తెలుస్తూనే వుంది. ఇంటర్ పాసైన సంపూర్ణని బి. ఏ. కి కట్టమని ప్రోత్సహించేడు. మళ్ళీ కాలేజీలో చేరేందుకు సంపూర్ణ ఇష్టపడలేదు. ఇంటి దగ్గరే ప్రైవేట్‌గా కట్టింది. సుదర్శనం ట్యూషన్ పెట్టించేడు.

బి.ఏ.పాసై నాలుగేళ్ళ నుండీ ఖాళీగా తిరుగుతున్న రాఘవ సంతోషంగా ఒప్పుకున్నాడు సంపూర్ణకి ట్యూషన్ చెప్పేందుకు. రాఘవ అన్నయ్య నరసింహం సుదర్శనం కంపెనీలోనే పనిచేస్తున్నాడు. అతని ద్వారానే తెలిసినది సుదర్శనానికి రాఘవ గురించి. వెంటనే సంపూర్ణకి ట్యూషన్ చెప్పేందుకు ఒప్పించేడు రాఘవని.

రోజూ ఇంటికి వచ్చి సంపూర్ణకి పాఠాలు చెప్పటం ప్రారంభించేడు రాఘవ.

* * *

రాఘవ నలుపైనా ఎత్తుగా, బలంగా ఆకర్ష

తున్న రమేష్ స్కూటర్‌ను ఆపించి, ఆ స్కూటర్‌వాలా కేదో చెప్పి మా వైపు రావడంతో, మా సంభాషణ మరో దారి పట్టింది.

సాహిత్యం అన్నా, సభలన్నా, చర్చలన్నా మాకు కాలం తెలీకుండా పరుగెత్తుతుంది. ఇప్పుడు అంతే అయింది.

దాదాపు ఆనంద్ భవన్‌నుండి స్టేషన్ చేరుకుని అలా ఎంతసేపు హస్కులో పడిపోయామో కాని, గడియారం ఏడుగంటలు చూపెట్టటంతో—

"నే వెళ్తారా....ఏడు దాటింది. మీ చెల్లాయి ఎదురుచూస్తుంటుంది" అన్నాను. విజయ పేరు వినగానే—

మారుతిరావు, కొరడా దెబ్బ తిన్నవాడిలా "అమ్మోయ్"అంటూ కేకలేసి పెట్టి,"షాపింగ్ కని నేను మీ చెల్లాయి వచ్చాంరా! హోటల్‌లో టిఫెన్‌చేసి బిల్లు చెల్లించాలని నేను ముందుగా లేచాను. ఆమె చేతులు కడుక్కొని వెనకే వస్తుందని నిలబడ్డ నేను. నువ్వు కనిపించే సరికి.... అంతే.... మాటల్లో పడి....మీతో.... తమ ఒక్కతి....బాప్‌రే...." అంటూ పదడుగులు పరుగులాంటి నడకతో వేసి, ఆటోను కేకేసాడు మారుతిరావు.

రచన:

దేవరకొండ (ఆలేటి) నాగమణి

---

ణీయంగానే వుంటాడు చూసేందుకు. బి. ఏ. మామూలుగా పాసయ్యేడు. అతనికి చదువులో కన్నా మిగిలిన విషయాల్లో ఆసక్తి, తెలివితేటలూ ఎక్కువ. అందమూ; ఐశ్వర్యమూ, చక్కని భర్తనీ కలిగివున్న సంపూర్ణ ఎందుకంత ఉదాసీనంగా వుంటుందో రాఘవకి అర్థం కాలేదు. మొత్తానికి సంపూర్ణ సంసార జీవితంలో ఏదో 'మిస్టరీ' వుందని మాత్రం గ్రహించ గలిగేడు.

మొదట చదువుకన్నా సంపూర్ణలో చైతన్యం కలిగించటం ముఖ్యంగా కన్పించింది రాఘవకి. పాఠాలు పావు గంట, కబుర్లు గంటన్నర చెప్పటం ప్రారంభించేడు. రాఘవ జోక్స్‌కి నవ్వకుండా వుండటం సంపూర్ణకి సాధ్యమయ్యేది కాదు. పుస్తకాలందించే టప్పుడు యథాలాపంగా తగిలే రాఘవ చేతులు, టేబుల్ క్రిందగా పొరపాటున అన్నట్లు తాకే రాఘవ పాదాలు సంపూర్ణలో తెలియని వూహల్ని తట్టి లేపుతుండేవి. తనకి తెలియకుండానే రాఘవ పట్ల ఆకర్షింప బడసాగింది సంపూర్ణ మనసు.

రోజూ సాయంత్రం ట్యూషన్ టైమ్‌కి చక్కగా ముస్తాబై రాఘవ కోసం ఎదురు చూస్తుండేది సంపూర్ణ. ఆమెలో ఈ మార్పుని తేలిగ్గానే అర్థం చేసుకున్నాడు రాఘవ.

ఓ రోజు సాయంత్రం సుదర్శనం కంపెనీ పనిమీద ప్రక్కవూరు వెళ్లేడు. సంపూర్ణ అత్తమామలు ఎవరో స్వామివారి ఉపన్యాసాలు వినేందుకు వెళ్ళేరు. పనివాళ్ళెవరూ పిలవందే పైకిరారు. ఆ సమయాన్ని చక్కగా వినియోగించుకున్నాడు రాఘవ. ఎదురు తిరుగుతున్న సంపూర్ణ మనసుని నిద్రలేచిన వయసు జోకొట్టేసింది. ఎక్కువ ప్రతిఘటించకుండానే లొంగిపోయింది సంపూర్ణ.

రాఘవ వెళ్ళిపోయాక సంపూర్ణ చాలా బాధపడింది—తను చేసిన పనికి కాదు, తను ఇంతకాలం ఎంత అమూల్యమైన అనుభవాల్ని పోగొట్టుకుందో తల్చుకుని. సృష్టిలో ఇంత మాధుర్యాన్ని నింపికూడా తనకి అందనివ్వని భగవంతుడిని తిట్టుకుంది మొదటిసారిగా. తను చేసింది తప్పనిపించలేదు సంపూర్ణకి. సుదర్శనంనుండి తాను పొందలేనిదాన్ని రాఘవ నుండి పొందుతోంది. తప్పేముంది? అనుకుంది సంపూర్ణ.

ఆ తర్వాత తిరిగి రాఘవతో ఏకాంతం లభించలేదు సంపూర్ణకి. మళ్ళీ అనుభవం కోసం తహతహలాడ సాగింది ఆమె మనసు. మనిషి రక్తం రుచి మరిగిన పులిలా వుంది, సంపూర్ణ స్థితి. ఎంతెంత తపస్సులు చేసినా మహర్షులు సైతం ఆడది కనపడితే ఎందుకు లొంగిపోయేవారో ఇప్పుడర్థమౌతోంది సంపూ